31-7-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 63 సంచిక :31 విడిప్రతి : రు. 2.00 లు Regd. No. H.N.L. 18

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

కలర్ ఆటో జెరాక్స్
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు : ఫోన్: 23469
లామినేషన్ సౌకర్యము కలదు.

## కల్లోలం సృష్టిస్తున్న కొత్త కాలేజీలు

మెడికల్ కాలేజీల మంజూరు, అనకాపల్లి అసమ్మతి సభ, ఏసిసి అధ్యక్షుడిపై దాడి తదితర సంఘటనలు ఈ వారంలో రాష్ట్ర రాజకీయాన్ని వేడెక్కించాయి.

మెడికల్ కాలేజీల అనుమతి అటు సంతృప్తి పరచడం జరిగింది. దరఖాస్తులు మాత్రం అన్ని వర్గాల నుంచీ వచ్చాయి. ప్రతిపక్షాలకు సంబంధించిన సంస్థలు సైతం అప్లికేషన్ పెట్టాయి. అసమ్మతీయుల తరఫునా ప్రయత్నం చేశారు. కాని పరిశీలనలో వారందరూ

### అసమ్మతి సభ అభాసుపాలు

అసమ్మతికి, అటు ప్రతి పక్షానికి కూడా మంచి విమర్శనాస్త్రమే. ముఖ్యమంత్రి పైన వ్యక్తిగతంగా దాడిచేయడానికి దీన్ని వారు బాగా వాడుకొనేట్లున్నారు. కాలేజీల అనుమతిలో కేవలం కాంగ్రెస్ వాదులను, అందులోనూ స్వపక్షీయులను మాత్రం ఎగిరి పోయారు. ఇందుకోసం ఏర్పాటైన కమిటీ ఎంపిక చేసిన కాలేజీలనే ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇందులో తమ ప్రమేయం ఏమీ లేదని జనార్ధనరెడ్డిగారు ప్రకటించినా, ముఖ్యమంత్రి ఇష్టాఇష్టాల ప్రకారమే విద్యా సంస్థలు పని చేయడం లేదు. ధర్నాలు, ఘెరావ్‌లు జోరుగా సాగుతున్నాయి. అసమ్మతీయులు ఆరోపణల పత్రం తీసుకొని ఢిల్లీ వెళ్లబోతున్నారు. సిపిఐ, తెలుగుదేశం పార్టీలు ఇప్పటికే ఆందోళనా కార్యక్రమం

### తులసిదాస్‌పై దాడి రభస

ప్రకటించాయి. రాజ్యసభలోనూ ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ఎన్టీరామారావు గారు సింహగర్జన చేస్తున్నారు.

జనార్దన రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ నిర్ణయాలపై పలుకుబడి కల్గిన వారినీ సంతృప్తి పరచడమే దీనికి కారణం. తెలుగుదేశం వీరికకు కారకుడై, పివి ప్రసన్నత సంపాదించిన శ్రీ భూపతి రాజా విజయకుమార రాజుకు ఒక కాలేజి మంజూరు చేశారు. దీని విషయమై ముఖ్యమంత్రికి సాక్షాత్తు ప్రధాని నుంచే సిఫార్సు అందిందని వినికిడి. తెలుగుదేశం నుంచి చీలి వచ్చినందుకు పారితోషికంగా శ్రీ రాజు ఈ కాలేజిని పొందారని తెలుస్తున్నది. శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డికి ఒంగోలులో మంజూరు లక్ష్యపెట్టడం లేదు. ఖమ్మం జిల్లాలో ఒక బడా సారాయి కాంట్రాక్టరుకు కమ్యూనిస్టు నాయకుల సిఫార్సు పైన ఒక కాలేజీ ఇచ్చారట. అందువల్లే వారు ఆందోళనలో పాలుపంచుకోవడానికి సందేహిస్తున్నారు

### ఉపరాష్ట్రపతి నారాయణన్

భారత ఉపరాష్ట్రపతిగా శ్రీ కె.ఆర్. నారాయణన్ నిర్పోటీగా ఎంపిక కాబోతున్నారు. ఆయన ఈ రోజు (31 తేది) కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్నారు. బిజెపి, సిపిఎంలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీలు మద్దతునిస్తున్నాయి. అందువల్ల పోటీ లేదు. 1 తేది స్క్రూటినీ తర్వాత, ఆయన ఏకగ్రీవ ఎన్నిక ప్రకటన వెలువడుతుంది.

నారాయణన్ హరి జనుడు; మాజీ రాయబారి; ప్రస్తుతం కాంగ్రెస్ లోక సభ సభ్యుడు.

→ రాజధాని రాజకీయం ←



## ముఖ్యమంత్రి నిబ్బరం

అనుమతి మంజూరైందనేది అందరి ఆరోపణ. అందువల్లే అన్ని వర్గాలూ అట్లా విరుచుక పడుతున్నాయి. విద్యార్థి సంఘాలు కూడా ఈ అంశంపై రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు దిగాయి. అన్ని రాజకీయ పార్టీల సంఘలూ అందులో పాల్గొంటున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రధాన పట్టణాలలో 3 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలజడి తలెత్తడం ఇదే ప్రథమం. ఇప్పటి వరకు ఆయన తన ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు వివాదాస్పదం కాకుండా కాపాడు కుంటూ వస్తుండినారు; ఈ ఆందోళన పట్ల కూడ ముఖ్యమంత్రి పెద్దగా ఆందోళన చెందినట్లు కన్పడడం లేదు. కాలేజీల మంజూరులో, ఢిల్లీ పెద్దల దగ్గర చేసిన కాలేజి సైతం ఢిల్లీ పెద్దల అభీష్టానుసారం జరిగిందంటారు రంగారెడ్డి జిల్లాలోని తుర్కపల్లి కాలేజి, ప్రధాని పివికి అత్యంత సన్నిహితుడైన ఒక పారిశ్రామిక వేత్త దని చెప్తున్నారు. వీటన్నింటి వల్ల ఢిల్లీ వర్గాల నుంచి తనకు ఏ ఇబ్బందీ ఎదురు రాదని ముఖ్యమంత్రి ధీమాగా వున్నారు. ఇద్దరు కేంద్ర మంత్రుల అనుచరులు కూడా ఈ నిర్ణయంలో లబ్ది పొందారు. అందులో కె. విజయభాస్కర రెడ్డి గారూలు వున్నారు. ప్రతిపక్షాల ఆందోళను ముఖ్యమంత్రి ఈ పరిస్థితులలో ముఖ్యమంత్రి ఎవర్ని చూసి భయపడాలి?

కాలేజీల ఏర్పాటుకు అనుసరించిన విధానాలు, నిపుణుల కమిటీ సూచనలు, విధించిన షరతులను ప్రజలకు వివరించి, తెలుగుదేశం చేసే ప్రచారాన్ని త్రిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. మెడికల్ కాలేజీల స్థాపనకు చాలా విస్తృతమైన వసతుల కల్పన చేయవలసి వుంటుంది. పది. పన్నెండు కోట్ల రూపాయలకు తక్కువ

తరువ 7 పేజీలో

## రంగడి గుడికి కన్నం—

## చోరీకి ముందే దొంగలు చిక్కారు!

నెల్లూరు రంగనాయకుల స్వామి దేవస్థానంలో పెద్ద చోరీ యత్నం బయట పడింది

ఒక పథకం ప్రకారం గుడికి కన్నం వేయడానికి ప్రయత్నించిన చోరాగ్రేసరులను, దేవస్థానం వాచ్‌మెన్‌ల మెళకువతో చుట్టు ప్రక్కల ప్రజలే పట్టివేశారు. దేవుడి సొత్తు చోరగ్రస్తం కాకుండా కాపాడారు. మంగళ వారం రాత్రి జరిగింది సంఘటన.

రంగడి గుడికి పెద్దగా రక్షణ ఏర్పాట్లు వుండవు. రాత్రి పది దాటితే అక్కడ జన సంచారమే తక్కువ. పడమట వైపు, గుడికి వెనుక భాగాన పెన్నానది వుండడంతో, ఆ వైపు పగలు కూడా జనం తిరగరు. దేవాలయంలో మాత్రం విలువైన విగ్రహాలు, వెండి, బంగారు ఆభరణాలు వుంటాయి. ఈ పరిస్థితి కనిపెట్టి కర్నూలు జిల్లా ఆళ్లగడ్డకు చెందిన ఒక చోరాగ్రేసరుడు పథకం వన్నాడట. అతడికి, నెల్లూరులోని ఒక

### వాచ్‌మెన్‌ల మెళకువ దేవుడి సొత్తును కాపాడింది

బంగారు అంగడిలో పనిచేసే ఇద్దరు యువకులు తోడై వచ్చారు. వీరందరూ కలిసి ముందుగా దేవాలయ భవనాల స్వరూప స్వభావాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారట. మామూలు భక్తుల మాదిరి దేవాలయానికి వచ్చి ప్రత్యంగుళం పరిశీలించిన ట్లున్నారు వారి దృష్టి పడమటి వైపున వున్న తాయారు సన్నిధి గుడిపై పడింది. అందులోని అమ్మవారి విగ్రహమే రెండులక్షల విలువ చేస్తుందట. పంచలోహాలతో నిర్మించిన పురాతన విగ్రహమది. దానిలో మూడు లక్షల విలువైన ఆభరణాలూ వున్నాయి.

పైన్నవైపు నుంచి అమ్మ[illegible] దేవాలయం గర్భగుడికి తాళ్లు వేసి, పైకి ఎక్కేవారట. లోపలకు ప్రవేశించడానికి వారు ఒక అనువైన స్థలం కనిపెట్టారు. రోజూ రాత్రి పూట అక్కడకు రావడం, గర్భగుడి పై కప్పు రాళ్లను కొద్ది కొద్దిగా కదిలించడం చేస్తుండినారు. ఈ గుడి, ప్రధాన దేవాలయానికి వెనుక ఎటువంటి జన సంచారమూ లేని ప్రదేశంలో వుండడంతో వారం రోజుల నుంచి వారు రాళ్లు పగల గొట్టున్నా ఎవరి దృష్టికి రాలేదు.



నెల్లూరు రంగనాయకుల స్వామి దేవస్థానంలో గర్భగుడిపైన దొంగలు వేసిన కన్నం దృశ్యం; (గుండ్రటి మార్కు మధ్యనున్నది )

తరువ 7 పేజీలో

